అన్నపురెడ్డిపల్లి : మత్తడి పోస్తున్న నర్సపాలెం చెరువు

అన్నపురెడ్డిపల్లి : రోడ్డు పై ప్రవహిస్తున్న కట్టుగూడెం వాగు

టేకులపల్లి : రాంపురం వెళ్లే దారిలో బ్రిడ్జిపై నుంచి పోతున్న వరద

అశ్వారావుపేట : వరద ఉధృతిని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రియాంక

అశ్వారావుపేట : దెబ్బతిన్న అరటి తోట

అశ్వారావుపేట : వడ్ల కల్లాల్లోకిచేరిన వరద నీరు

అకాల వర్షం..
అన్నదాత ఆగమాగం..

- 'పేట'ను ముంచెత్తిన వరద
- కూలిన పూరి గుడిసెలు, రోడ్లు ధ్వంసం
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- పొంగుతున్న చెరువులు, వాగులు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- వరి, వేరుశనగ, మొక్కజొన్న, పొగాకు, కూరగాయల పంటలకు తీవ్ర నష్టం
- పెదవాగు ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత
- ఆందోళనలో ముంపుప్రాంత కాలనీ వాసులు
- అశ్వారావుపేట నియోజకవర్గంలో కలెక్టర్ ప్రియాంక ఆల పర్యటన

అశ్వారావుపేట, అశ్వారావుపేట రూరల్/టౌన్/దమ్మపేట, చంద్రుగొండ/ములకలపల్లి/ఇల్లెందు రూరల్/టేకులపల్లి, డిసెంబర్ 6 : తుఫాన్ ప్రభావంతో అశ్వారావుపేట, ఇల్లెందు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట చేలు పూర్తిగా నీట మునిగాయి. చేతికి వచ్చిన పంటలు తడిచాయి. జనజీవనం స్తంభించింది. మండలంలో రికార్డు స్థాయిలో 223.6మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. వాగొడ్డుగూడెం-అశ్వారావుపేట మధ్య రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. ఉట్లపల్లిలోని లోతట్టు ప్రాంత వాసులను రెవెన్యూ, పోలీసు అధికారులు కాపాడారు. పలువురి ఇండ్లు పునాదులు మట్టి వరదనీటికి కొట్టుపోయింది. పిల్లర్ల పైనే గృహాలు ఆదారపడి ఉన్నాయని లబ్దిదారులు భయాందోళన చెందుతున్నారు. అలాగే గుమ్మడవల్లి సమీపంలోని పెదవాగు ప్రాజెక్టు నుంచి 4,028 క్యూసెకుల నీటిను విడుదల చేసినట్లు ఐబీ ఏఈ కృష్ణ తెలిపారు. దమ్మపేటలో 1082 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. టేకులపల్లిలో... మండల కేంద్రం నుంచి మండలం నుంచి స్టేషన్ బేతంపూడి, సుజాతనగర్ గ్రామాలకు పోయే మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే రాంపురం పంచాయతీ పరిధి పాతతండా నుంచి రాంపురం వెళ్లే దారిలో బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. అంతేకాకుండా బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, దమ్మపేట మండలాల్లో కలెక్టర్ ప్రియాంక ఆల పర్యటించారు. నారంవారిగూడెం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న చిన్నయ్య కట్టు చెరువు కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు ప్రతి ఏటా లోలైవెల్ బ్రిడ్జితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే హైలెవెల్ వంతెన నిర్మించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నష్టం అంచనాను ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. అన్నపురెడ్డిపల్లి మండలంలోనిఅబ్బుగూడెం- కట్టుగూడెం గ్రామాల మధ్య రాక పోకలను నిలిపివేశారు

అశ్వారావుపేట : రోడ్డుపై ప్రవహిస్తున్న చిన్నయ్య కట్ట చెరువు కాలువ

అశ్వారావుపేట టౌన్ : అలుగు పోస్తున్న వెంకమ్మ చెరువు

చంద్రుగొండ : నీటి మునిగిన వరిపనలు చూపిస్తున్న రైతులు

దమ్మపేట: గోపాలపురంలో తాటిచెట్టు పడి దెబ్బతిన్న ఇల్లు

దమ్మపేట: ఇండ్లలోకి చేరిన వరదనీరు

దమ్మపేట: నీటమునిగిన పామాయిల్ మొక్కలు

దమ్మపేట: ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న వరదనీరు

దమ్మపేట: పశువైద్యశాలలోకి చేరిన వరదనీరు

దమ్మపేట: ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఆర్డీవో శిరీష

దమ్మపేట: మొండివర్రె కాలనీలో నీటమునిగిన వేరుశనగను ఆరబోస్తున్న రైతులు

ములకలపల్లి : ఈదురుగాలులకు నేలమట్టమైన మొక్కజొన్న

అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎస్సై షాహీనా

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 6 : మండలంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లోని డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎస్సై షాహీనా పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు చల్లా పుల్లయ్య, రమేశ్, రాంబాబు, శ్రీను పాల్గొన్నారు.

చంద్రుగొండలో..

చంద్రుగొండ, డిసెంబర్ 6 : అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని అంబేద్కర్ యువజన సంఘం బాధ్యులు పిలుపునిచ్చారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్‌కాలనీలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ... రాజ్యాంగ నిర్మాత బడుగు, బలహీన వర్గాల కోసం రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించాడన్నారు. ఆయన ఆలోచనలు నేటికి ఆచరణీయమన్నారు. కార్యక్రమంలో బాధ్యులు, గ్రామస్తులు ఇల్లంగి బాలక్రిష్ణ, వంశీ క్రిష్ణ, తాళ్లపల్లి సన్నీ, దాసరి వెంకటేశ్, బడుగు నవీన్, ఎం. క్రాంతి, బేతి రాంబాబు, దాసరి బాబు, బడుగు సీతరాములు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో..

దమ్మపేట, డిసెంబర్ 6 : మండలంలోని మందలపల్లిలో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు, కొలికపోగు ముసలయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు సొరకాయల సీతారాములు, భాగ్యరాజు, అశోక్ పాల్గొన్నారు.

రామాలయంలో చోరీ

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 6 : మండలంలోని రాజాపురం శ్రీకోదండ రామాలయంలో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆలయ ముందు భాగంలో ఇనుప గ్రిల్స్‌ను తొలగించి గుర్తు తెలియని వ్యక్తులు హుండీ పగులకొట్టి నగదు అపహరించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఉపేంద్ర రెడ్డి తెలిపారు. కొత్తగూడెం క్లూస్ టీంతో పాటు, ఎస్సై షాహీనా ఘటనా ప్రదేశాన్ని పరిశీలించి, దర్యాప్తు చేపట్టారు.

సేంద్రియ వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడులు

అశ్వారావుపేట, డిసెంబర్ 6 : భూసారం పెంపొందించుకోవడం ద్వారానే నాణ్యమైన దిగుబడులు సాధ్యమని ఏడీఏ అష్జల్ బేగం స్పష్టం చేశారు. స్థానిక రైతువేదికలో భూసార యాజమాన్యంపై బుధవారం ఆమె రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు వ్యవసాయ కళాశాల విద్యార్థులు భూసార పరీక్షా కార్డులు అందించి వర్మీ కంపోస్ట్ ఎరువును పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవో వై.నవీన్, కళాశాల శాస్త్రవేత్తలు డా.రాం ప్రసాద్, డి.స్రవంతి, డా.నీలిమ, డా.పావని, ఏఈవోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల్లో వేగం పెంచాలి

ఇల్లెందు, డిసెంబర్ 6 : పట్టణంలోని పారిశుధ్య, రెవెన్యూ, ఇంజినీరింగ్ పనుల్లో వేగం పెంచాలని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన రివ్యూ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. పట్టణంలో ఎక్కడైనా కబ్జాలకు పాల్పడితే చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు లేని కట్టడాలకు నోటీసులు ఇవ్వాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ కట్టడాలలో వేగం పెంచాలని, మిగిలిపోయిన మిషన్ భగీరథ పనులను పూర్తి చేయాలని అధికారులను కోరారు. సమావేశంలో కమిషనర్ యాదగిరి, డీఈ నవీన్, మేనేజర్ అంకుషావలి, కౌన్సిలర్లు వారా రవి, అంకెపాక నవీన్, కుమ్మరి రవీందర్, ఏవో శ్రీనివాసరెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, ఏఈ శంకర్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, జూనియర్ అసిస్టెంట్లు, జవాన్లు తదితరులున్నారు.